## మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి ఆశీర్వాదం



రామన్నపేట -13 జూన్ - ప్రజా స్వేచ్ఛ
మండలంలోని వెల్లంకి గ్రామంలో టిఆర్ఎస్ నాయకులు రాపోలు ఎల్లయ్య-ఎల్లమ్మ కుమార్తెల పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమం స్థానిక ఫంక్షన్ హాల్ లో జరగగా నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.వీరి వెంట మండల అధ్యక్షులు పోషబోయిన మల్లేశం,తాజా మాజీ సర్పంచ్ & బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎడ్ల మహేందర్ రెడ్డి, ఇడం స్వరూప స్మారక సేవా సంస్థ అధ్యక్షులు ఇడం శ్రీనివాస్,మాజీ వైస్ ఎంపీపీ బద్దుల ఉమా రమేష్ యాదవ్,సాల్వేరు అశోక్,పున్న వెంకటేశం,పిట్టల మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులూ ఎడ్ల నరేందర్ రెడ్డీ,పోచబోయిన జంగయ్య, పాశం సతీష్ రెడ్డి,తలారి నర్సింహ్మా మరియు మండల నాయకులు పాల్గొన్నారు

## మెదక్ జిల్లా పౌరసరఫరాల అధికారిగా నిత్యానంద



మెదక్ జిల్లా ప్రతినిధి -13 జూన్ - ప్రజా స్వేచ్ఛ
మెదక్ జిల్లా పౌరసరఫరాల అధికారిగా నిత్యానంద శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్? రాహుల్? రాజ్?ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందించారు. ఇప్పటి వరకు మెదక్ జిల్లా సివిల్ సప్లయి అధికారిగా పని చేసిన సురేష్? రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లాకు బదిలీ కాగా... ఆయన స్థానంలో జగిత్యాల జిల్లా నుంచి నిత్యానంద మెదక్?కు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నిత్యానంద మాట్లాడుతూ...జిల్లా కలెక్టర్, అడిషనల్? కలెక్టర్ ఆదేశాలు సలహాలు, సూచనలు పాటిస్తూ పౌరసరఫరాల శాఖ విధులను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వెంట సివిల్? సప్లయి డీఎమ్? జగదీశ్? తదితరులు ఉన్నారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి ని కలిసిన ఎస్పీ :డి. వి. శ్రీనివాస రావు



మెదక్ జిల్లా ప్రతినిధి
-13 జూన్ - ప్రజా స్వేచ్ఛ
మెదక్ జిల్లా గౌరవ జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి. నీలిమ గారిని నూతన జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు శుక్రవారం కోర్టు కార్యాలయం నందు పూల మొక్క అందించి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం జిల్లాలో నేరాల నమోదు, దర్యాప్తు, కోర్టు కేలండర్ నెంబర్, కేసు ట్రయల్స్ లోక్ అదాలత్ నిర్వహణ, కేసులలో నేరస్తులకు శిక్షల అమలు తదితర అంశాల గురించి చర్చించారు. కోర్టు అధికారులు పోలీసులు సమన్వయంతో పనిచేసి త్వరితగతిన కేసుల పరిష్కారం చూపాలని జడ్జి అన్నారు.

## ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు ముత్యాల రమేష్ పుట్టినరోజు వేడుకలు



మెట్ పల్లి ప్రతినిధి -13 జూన్ - ప్రజా స్వేచ్ఛ
టీయూడబ్ల్యూజే(ఐజేయు) ప్రింట్ మీడియా మెట్ పల్లి కార్యవర్గ సభ్యులు ముత్యాల రమేష్ పుట్టినరోజు వేడుకలు ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఅధ్యక్షుడు బూరం సంజీవ్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్ ఉపాధ్యక్షులు జంగం విజయ్ సాజిద్ పాషా, గౌరవ అధ్యక్షులు మాసుల ప్రవీణ్, గౌరవ సలహాదారులు దాసం కిషన్ ,క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పోనగాని మహేందర్, కుర్ర రాజేందర్ ,యానం రాకేష్ ,రఫీ ఉల్లా, సోహెల్ , హైమద్, ముత్యాల రమేష్ , ఎండి అఫ్రోజ్,బాసెట్టి హరీష్ ,విజయసాగర్, సభ్యులు బొల్లం రాజు,ఆదిల్ పాషా,ఏసవిని గణేష్ ఎండి అభిద్,ఓంకార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో చదువు పిల్లల బంగారు భవిష్యత్తుకు పునాదులు

### మెట్టు బాల్ రెడ్డి మాజీ కౌన్సిలర్








13 జూన్ - ప్రజా స్వేచ్ఛ ఘట్కేసర్ ప్రతినిధి
మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ రాజీవ్ గృహకల్ప లోని మండల ప్రజా పరిషత్ పాఠశాలలో శుక్రవారం రోజు ఉదయం జయశంకర్ బడిబాట సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పోచారం మున్సిపాలిటీ 9వ వార్డు మాజీ కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డి పాల్గొన్నారు.ఆర్జీకె మండల ప్రజా పరిషత్ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ లు ఆయన చేతుల మీదుగా అందజేశారు ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు చాలా మెరుగుపడ్డాయని ప్రభుత్వం ఉచిత యూనిఫాం పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు అందిస్తుంది ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను ప్రభుత్వం చే శిక్షణ పొందిన ఉపాధ్యాయులు బోధిస్తున్నారు కాబట్టి తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని ఆయన అన్నారు.అదేవిధంగా పాఠశాల ప్రధానోపాధ్యాన్ని కోరిక మేరకు పాఠశాలలో విద్యార్థిని విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా విద్యా వాలంటీర్ కు నా సొంత ఖర్చులతో ప్రతినెల జీతాన్ని ఇస్తానని విద్యార్థిని విద్యార్థులకు ఉచిత నోటు పుస్తకాలు పెన్నులు పెన్సిల్ అందజేస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ ఆర్ జి కె లో ఉన్న మండల ప్రజా పరిషత్ పాఠశాలను ప్రైవేటు పాఠశాలకు దీటుగా అన్ని వసతులు కల్పిస్తూ సుందరీకరణంగా తీర్చిదిద్దుటకు సహకరించిన మాజీ కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఏం సరిత డి జంగారెడ్డి సరిత మరియు విద్యార్థుల తల్లిదండ్రులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బోటానికల్ గార్డెన్ లో నేచర్ క్యాంప్

శేరి లింగంపల్లి ప్రతినిధి
-13 జూన్ - ప్రజా స్వేచ్ఛ
తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రేపు (శనివారం 14-06-3025) ఫారెస్ట్ ట్రెక్ పార్క్ లో సాయంత్రం 4 గంటల నుండి ఆదివారం ఉదయం 9.30 గంటల వరకు నేచర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు, ఇందులో టీం బిల్డింగ్, టెంట్ పిచింగ్, రాత్రి పూట అడవిలో నడక, నైట్ క్యాంపింగ్, క్యాంప్ ఫైర్, ఉదయం బర్డ్ వాచింగ్, ట్రెక్కింగ్, నేచర్ ట్రయల్ వంటి కార్యక్రమాలు ఉంటాయి, వారికి సాయంత్రం స్నాక్స్, రాత్రి భోజనం మరియు ఉదయం బ్రేక్ ఫాస్ట్ కూడా అందిస్తారు. అలాగే బోటానికల్ గార్డెన్ లో వచ్చే ఆదివారం 15-06-2025 న, ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు "బోటానికల్ గార్డెన్ లో బర్డ్ వాక్" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, ఈ యొక్క కార్యక్రమానికి పిల్లలు పెద్దలు అందరూ ఆహ్వానితులేనని, పాల్గొనే వారు పక్షుల జాతులను గుర్తించడం, పక్షులు ఏ రకమైన వాతావరణంలో మరియు ఏ రకమైన వృక్షాలలో గూళ్ళు కడతాయి







అనేది తెలుసుకోవచ్చు, పక్షుల ఆహారపు అలవాట్ల గురించి, పక్షులు ఎలా కదులుతాయి, ఎగురుతాయి, మరియు వాటి సామాజిక ప్రవర్తనలు ఎలా ఉంటాయో మా యొక్క పక్షి నిపుణులు మరియు నేచురలిస్ట్ లు వచ్చిన వారికి పక్షులను చూపిస్తూ క్షుణ్ణంగా వివరిస్తారని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎకో టూరిజం రంజిత్ నాయక్ తెలిపారు. మరియు ఈ యొక్క పక్షి వీక్షణ (బర్డ్ వాక్) కార్యక్రమం నిర్వహిస్తున్నామని. ఈ కార్యక్రమాలలో పాల్గొనాలనుకునే వారు మరిన్ని వివరాల కోసం 98852 98980, 94935 49399 నెంబర్ లను సంప్రదించాలని వారు కోరారు.

# ఫీజులు మాకొద్దు-బడికి వస్తే చాలు

### -ప్రభుత్వ బడిలోనే మేధావులు పుడతారు.

ప్రతినిధి వనపర్తి
-13 జూన్ - ప్రజా స్వేచ్ఛ
రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు పునఃప్రారంభం అయిన సందర్భంగా పెద్దమందడి మండలం అల్వాల్ గ్రామంలోని ప్రాథమిక కోన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమంలో.. భాగంగా పాఠశాల గుమ్మానికి మామిడి ఆకులతో తోరణాలు కట్టి చిన్నారులకు స్వాగతం పలికారు. ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన చేపట్టేందుకు విద్యార్థులకు కొత్తగా అడ్మిషన్లు కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆంజనేయులు మాట్లాడుతూ.. ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులకు ఎలాంటి ఫీజు లేకుండా అడ్మిషన్లు కల్పిస్తామని, ఏడాదికి ఉచితంగా రెండు జతల దుస్తులు, సన్న బియ్యంతో వండిన ఆహారాన్ని అందిస్తామని తెలిపారు. ఆంగ్ల మాధ్యమంలో నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులచే విద్యాబోధన ఉంటుందన్నారు. సరస్వతీదేవికి ప్రత్యేక పూజలను చేసి



ప్రాథమిక పాఠశాలలో నూతనంగా చేరిన విద్యార్థులకు గ్రామ పెద్దలు పాల్గొని చిన్నారుల చేత అక్షరాలను దిద్దించి సామూహిక అక్షరభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ.. విద్యార్థులకు విద్య బంగారు భవిష్యత్తు అని, ప్రతి ఒక్కరూ చదువుకొని ఉన్నత స్థాయిలో ఎదగాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను తల్లిదండ్రులు వినియోగించుకోవాలని నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలలోనే లభిస్తున్నదని తెలిపారు. అనంతరం పిల్లలకు ఉచిత యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఆంజనేయులు, శ్రీనివాసులు, దర్గయ్య, రామకృష్ణ, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, అంగన్వాడీ టీచర్ రమాదేవి, వెంకట్ రాములు, నాగరాజు, ఓంకార్ రెడ్డి, అజ్గర్, లక్ష్మి, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

